# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 56, EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 18 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 56, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 18 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## ఎయిర్ ఫోర్స్ అకాడమికి రాష్ట్రపతి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణకు వచ్చారు. హైదరాబాద్ నగరం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీ (ఏఎఫ్ఏ)లో జరిగే కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్16 శుక్రవారం రోజున

మిగతా 2లో...

## జూలై 7 తర్వాతే తెలంగాణ

### తేల్చి చెప్పిన ప్రియాంక

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ కాంగ్రెస్ నాయకుల ఉత్సాహంపై అగ్రనేత ప్రియాంక వధేరా గాంధీ నీళ్ళు జల్లారా? తాజాగా న్యూఢిల్లీలో ప్రియాంకతో భేటీ అయిన తర్వాత భువనగిరి ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పిన మాటలు అదే అంశాన్ని చాటుతున్నాయి. కర్నాటక ఫలితాలను తెలంగాణలో రిపీట్ చేస్తామని భావిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రకరకాల కార్యక్రమాలతో జనంలోకి వెళ్ళాలని తలపెట్టారు. ఇదివరకే సభలు, సమావేశాలను ఓవైపు కొనసాగిస్తూనే ఇంకోవైపు ఇతర పార్టీల్లోని అసంతృప్తులను చేర్చుకునే దిశగా టీపీసీసీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారపర్వం ముగిసిన వెంటనే హైదరాబాద్ నగరంలో ప్రియాంక సభను నిర్వహించే యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి హామీలను గుప్పించారు. ఇక తెలంగాణకు తరచూ అగ్రనేతల రాకపోకలుంటాయని మీడియాకు ఉప్పందించారు తెలంగాణ కాంగ్రెస్ నేతలు. దాంతో మీడియాలో రాహుల్, ప్రియాంక ఒకరు కాకపోతే మరొకరు వారం విడిచి

మిగతా 2లో...

## టీ కాంగ్రెస్

- కీలక నేతతో మంతనాలు ముమ్మరం
- కొడంగల్... రాష్ట్రంలోనే అత్యంత ఆసక్తికరం

# ఆపరేషన్ ఆకర్ష్..!





హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

ఆపరేషన్ ఆకర్షన్‌ను ముమ్మరం చేస్తోంది తెలంగాణ కాంగ్రెస్. ఇప్పటికే పలు జిల్లాల నుంచి చేరికలు మొదలవగా... ఇవాళ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కీలక నేతతో మంతనాలు జరిపారు రేవంత్ రెడ్డి. అంతేకాదు పార్టీలో కూడా చేరికకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొడంగల్... రాష్ట్రంలో ఉన్న అసెంబ్లీ స్థానాల్లో అత్యంత ఆసక్తికరంగా రాజకీయాలు జరిగే సీటు..! రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎలాగైనా ఈ సీటును తమ ఖాతాలో వేసుకోవాలని బీఆర్ఎస్ అధినాయకత్వం భావించినా... 2014 లో వర్కౌట్ కాలేదు. కానీ 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. అప్పట్లో ఈ ఫలితం అందరిలోనూ ఆసక్తిని రేపింది. కారణం.. ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి..! బీఆర్ఎస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో విమర్శించే రేవంత్ రెడ్డి... అనూహ్యంగా ఇక్కడ్నుంచి

మిగతా 2లో...

## తెరపైకి మళ్లీ రెండో రాజధాని

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



బీజేపీ సీనియర్ నేత మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు భారత్‌కు రెండవ రాజధానిగా హైదరాబాద్ అయ్యే అవకాశం ఉంది అంటూ వ్యాఖ్యా నించారు. రాజ్యాంగంలో ఈ అంశం ఉందని తెలిపారు. గతంలో కూడా విద్యాసాగర్ రావు ఇటువంటి వ్యాఖ్యలే చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ప్రకాష్ అంబేద్కర్ కూడా .. తెలంగాణ ప్రభుత్వ పెద్దల సమక్షంలోనే హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ కన్న కలలను నిజం చేయాలని అన్నారు. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రెండో రాజధాని కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోణంలో హైదరాబాద్ రెండో రాజధానిగా ఉండాలని అంబేద్కర్ బలంగా కోరేవారన్నారు. కేసీఆర్ సమక్షంలో చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు బీఆర్ఎస్ స్ట్రాటజీలో భాగం అవుతాయా అన్న చర్చ అప్పుడే ప్రారంభమయింది. ఇప్పుడు బీజేపీ కీలక నేత ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఢిల్లీలో నెలకొన్న కాలుష్య పరిస్థితులను చూస్తుంటే డా. బీఆర్ అంబేద్కర్ కోరుకున్నట్లుగా హైదరాబాద్ దేశానికి రెండో రాజధాని అవుతుందేమోనని అని అన్నారు. మహారాష్ట్ర గవర్నర్ గా చేసిన తర్వాత విద్యాసాగర్ రావు కొంతకాలంగా సైలెంట్ గా ఉంటున్నారు. వాజ్ పేయి హయాంలో కేంద్ర మంత్రిగా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపే అవకాశాలు ఉన్నాయి.సీఎం కేసీఆర్ సమక్షంలోనే హైదరాబాద్ రెండో రాజధాని అంశాన్ని ప్రస్తావించిన ప్రకాష్ అంబేద్కర్ దక్షిణాదిన రెండో రాజధాని ఉండాలన్న ప్రస్తావన చాలా రోజులుగా వస్తున్నదే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

మిగతా 2లో...

## ఎప్పుడు ఎన్నికలు జరిగినా

# గెలుపు మాదే

హైదరాబాద్- ప్రభాత సూర్యుడు



జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ సవేరా ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ సమావేశంలో బండి సంజయ్ విలేఖరులతో మాట్లాడుతూ ఎప్పుడు ఎలక్షన్లు జరిగినా బిజెపి

మిగతా 2 లో...

## మరో నాలుగు రోజులు మంటలే

### 21 నాటికి జిల్లాకు

# రుతుపవనాల రాక

ఉత్తర, పశ్చిమ గాలుల వల్లే అధిక ఉష్ణోగ్రతలు

వాతావరణ శాఖ డైరెక్టర్ స్టెల్లా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



మే నెల ముగిసింది. జూన్ మాసం సగమైంది. అయినా ఎండలు దంచికొడుతున్నాయి. రోహిణీ కార్తెను తలపించేలా ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఏటా జూన్ రెండో వారం నాటికి నైరుతి రుతుపవనాలు వాతావరణాన్ని చల్లబరిచేవి. ఈ ఏడాది పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మరో నాలుగు రోజులు అధిక ఉష్ణోగ్రతలు తప్పవని వాతావరణ శాఖ సంచాలకురాలు స్టెల్లా స్పష్టం చేశారు. 21వ తేదీ నాటికి వాతావరణంలో

మిగతా 2లో...

## లీకేజీ వీరుడు కేటీఆర్

### టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

కర్ణాటకలో కాంగ్రెస్‌ను చీల్చేందుకు బీజేపీ, కేసీఆర్ ప్రయత్నించారు. వందల కోట్లు ఖర్చు చేసి కర్ణాటకలో కాంగ్రెస్ ను ఓడించాలనుకున్నారు. కానీ కర్ణాటక ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చి బీజేపీని బండకేసి కొట్టారని టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం అయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలో బీజేపీ కి, తెలంగాణలో బీఆరెస్ కు పెద్ద తేడా ఏం లేదు. అక్కడ బీజేపీది 40శాతం

మిగతా 2లో...

# మరో నెల నాన్చుడేనా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యం ప్రస్తుతానికి గందరగోళంలో ఉంది. ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకొంటారా..? బీజేపీలో చేరుతారా..? అన్నది ఎటూ తేలలేదు. ఓ వైపు బీజేపీతో టచ్ లో ఉంటూనే కాంగ్రెస్ నాయకులతో మంతనాలు సాగిం చడం గమనార్హం. ఈ నెల 9న ఖమ్మంలో అనుచరులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన శ్రీని వాసరెడ్డి తన నిర్ణయాన్ని 14వ తారీఖు ఉదయం హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టి ప్రకటిస్తానని చెప్పారు. అనుచరులు ఆయన కాంగ్రెస్ లో చేరతారంటూ సంకే తాలిచ్చారు..? పొంగులేటి కూడా డైరెక్టుగా తాను ఏ పార్టీలో చేరాతాననేది చెప్పకుండా కార్యకర్తల అభిప్రాయాన్ని గౌర విస్తానని వెల్లడించారు. పొంగులేటి ఆత్మీయ సమ్మేళనం తర్వాత రాజకీయ పరిణామాలు వేగంగా

మిగతా 2లో...

## హైదరాబాద్‌లో

# హిజాబ్ వివాదం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



మహిళల వస్త్రాధారణపై రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ సంచల వ్యాఖ్యలు చేశారు. నిన్న హైదరాబాద్‌లో హిజాబ్ వివాదం తెలెత్తడంతో ఆయన స్పందించారు. మహిళలు పొట్టి దుస్తులు ధరించడం మంచిది కాదన్నారు. ముస్లీం మహిళలు బుర్ఖా వేసుకోవద్దని ఎవరూ చెప్పలేదని అన్నారు. హిందూ మహిళల తరహాలోనే ముస్లీం మహిళలు కూడా దుస్తులు ధరించాలని సూచించారు. పొట్టి దుస్తులు ధరించడం వల్లే అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. ఇక వివరాల్లోకి వెళ్తే నిన్న హైదరాబాద్‌లో హిజాబ్‌పై వివాదం జరిగింది. కేవీ రంగారెడ్డి కళాశాలలో ఉర్దూ పరీక్ష రాసేందుకు కొందరు ముస్లిం విద్యార్థినిలు వెళ్లారు.ఆ విద్యార్థినిలు హిజాబ్ వేసుకొని ఉన్నారు. దీంతో కళాశాల నిర్వాహకులు ఆ విద్యార్థినిలు పరీక్ష రాసేందుకు అనుమతించలేదు. దీంతో

మిగతా 2లో...

# టిపుల్ ఐటీలో ఏమౌతోంది



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థినుల మృతిపై నివేదిక ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ నివేదిక ఇవ్వాలని బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జీ వీసీ వెంకటరమణను ఆదేశించారు. 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని?నారు. దురదృష్టకర ఘటనల నివారణకు చేపట్టిన చర్యలపై నివేదిక కూడా సమర్పించాలని గవర్నర్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆమె కోరారు.. బాసర ట్రిపుల్ ఐటీలో వరుస ఆత్మహత్యాలపై గవర్నర్ ఆవేదన వ్యక్తం

మిగతా 3లో...

## ఏసీబీ వలలో

# తెలంగాణ వర్సిటీ వీసీ



హైదరాబాద్- ప్రభాత సూర్యుడు

తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ రవీందర్ గుప్తా ఏసీబీ ఉచ్చులో పడ్డారు. శనివారం రోజు హైదరాబాద్ లోని తన నివాసంలో 50 వేల రూపాయల లంచం

మిగతా 3లో...

## 21 నాటికి జిల్లాకు రుతుపవనాల రాక

(మొదటిపేజీ తరువాయి)

మార్పులు వస్తాయని ఆమె వివరించారు. ఏటా రాజస్థాన్ నుంచి వేడిగాలులు బలంగా వీస్తాయి. వాటి ప్రభావంతోనే తెలుగు రాష్ట్రాల్లోనూ వడగాలులు వీస్తాయి. ప్రస్తుతం ఉత్తర, పశ్చిమ దిశ నుంచి వేడిగాలులు తెలుగు రాష్ట్రాలవైపు వస్తున్నాయి. ఈ ప్రభావం ఇప్పుడు ఎక్కువగా పడుతోంది. ఈ కారణంగానే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ఈనెల 20వ తేదీ వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరికలు జారీ చేశాం. విజయవాడ, అమరావతి ప్రాంతాల్లో 43 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. మరో నాలుగు రోజుల పాటు ఈ వేడి తప్పదు. వాస్తవానికి జూన్ రెండో వారంలోనే రుతుపవనాలు తెలుగు రాష్ట్రాలను తాకుతాయి. ఉత్తరాదిలో బయల్దేరిన బిపర్‌జాయ్ తుఫాను ప్రభావం రుతుపవనాలపై తీవ్రంగా పడింది. ఈ కారణంగా రుతుపవనాలు చెల్లాచెదురు అయ్యాయి. ఈనెల 21వ తేదీన రుతుపవనాలు కృష్ణా, గుంటూరు జిల్లాలను తాకే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు అడుగుపెట్టాయి. ప్రస్తుతం సత్యసాయి జిల్లాకు, సూళ్లూరుపేటకు మధ్య కేంద్రీకృతమయ్యాయి. సాధారణంగా జూన్ 5వ తేదీ నాటికి గుంటూరు, కృష్ణాజిల్లాలను తాకుతాయి. 13వ తేదీకి ఉత్తరాంధ్ర జిల్లాలను తాకుతాయి. ఈ సైకిల్ ఇప్పుడు గతి తప్పింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు అరేబియా సముద్రంలో ఏర్పడతాయి. ఈ గాలులు సముద్రంలోనూ, ఉపరితలంలోనూ బలంగా ఉండాలి. సముద్రానికి మూడు మీటర్ల ఎత్తులో ఈ గాలులు ఏర్పడాలి. అప్పుడే రుతుపవనాలు వేగంగా ముందుకు కదులుతాయి. ఈ ఏడాది ఆవిధంగా జరగలేదు. గడిచిన వందేళ్లలో అరేబియన్ సముద్రంలో ఇంత తీవ్రమైన తుఫాన్ రాలేదు. ఈ గాలులను తుఫాన్ లాక్కుపోయింది. దానివల్లే అధిక ఉష్ణోగ్రతలు, రుతుపవనాల రాక ఆలస్యమైంది.

## తెరపైకి మళ్లీ రెండో రాజధాని

(మొదటిపేజీ తరువాయి)

స్వాతంత్రోద్యమ కాలంలోనే ఈ మాట చెప్పారన్న ప్రచారం ఉంది. హైదరాబాద్ ను సెకెండ్ కేపిటల్ చేయాలంటూ థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్ అనే పుస్తకం 11వ అధ్యాయంలో అంబేద్కర్ రాశారు. ఈ పుస్తకం 1955లో ప్రచురితమైనప్పుడు జనం అంబేద్కర్ వాదనతో ఏకీభవించారు అయితే అది కార్యరూపానికి నోచుకోలేదు. తర్వాత మరుగున పడిపోయింది. ఇటీవలి కాలంలో మారిపోతున్న రాజకీయ ప్రాధాన్యలతో ఉత్తర దక్షిణ తారతమ్యాలను పోగొట్టేందుకు సెకెండ్ కేపిటల్ ఒకటి కావాలన్న అభిప్రాయం చాలా రోజులుగా ఉంది. ప్రకాష్ అంబేద్కర్ వ్యాఖ్యలతో మరింత విస్తృతంగా చర్చ ప్రారంభమయింది. దక్షిణాదిన సౌతిండియాలో ఒక కేపిటల్ ఏర్పాటు చేయాలన ప్రస్తావన వచ్చినప్పుడు రెండు మూడు నగరాల పేర్లు తెరపైకి వచ్చాయి. హైదరాబాద్ తో పాటు బెంగళూరు చెన్నై మహానగరాల పేర్లు కూడా వినిపించాయి. అయితే వాతావరణ సమతౌల్యత విషయంలో అందరూ హైదరాబాద్ కే మొగ్గు కనిపించింది. ల్యాండ్ లాక్డ్ ప్రదేశమైన హైదరాబాద్ కు సెక్యూరిటీ రిస్క్ లేదు. ఏ నగరంతో పోల్చుకున్నా భద్రతలో హైదరాబాద్ కు సాటి లేదు. ప్రకాశ్ అంబేద్కర్ చెప్పినట్లుగా ఢిల్లీ మన దేశ సరిహద్దుకు కేవలం 300 కిలోమీటర్ల దూరంలో ఉంది. పాకిస్తాన్ దండయాత్రకు చాలా దగ్గరగా ఉంటుందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. హస్తినాపురి నగరం రోజురోజుకు కాలుష్య కాసారంగా మారిపోతోంది. చలికాలం వచ్చిందంటే చాలు పొల్యూషన్ తో జనం రోగాల బారిన పడుతున్నారు. కాలుష్యం ప్రజలినప్పుడల్లా కేపిటల్ మార్పుపై చర్చ జరుగుతోంది. విద్యాసాగర్ రావు, ప్రకాష్ అంబేద్కర్ చెప్పినట్లుగా.. హైదరాబాద్ దేశ రెండో రాజధానిపై చర్చ ప్రారంభమయినట్లే. ఇది ఏ దిసగా ముందుకు వెళ్తుందనేది వేచి చూడాల్సి ఉంది.

## హైదరాబాద్‌లో హిజాబ్ వివాదం

(మొదటిపేజీ తరువాయి)

అక్కడే విద్యార్థినిలు, వాళ్ల తల్లిదండ్రులు.. కళాశాల యాజమాన్యం మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. అయితే కళాశాల నిర్వాహకులు మాత్రం హిజాబ్ వేసుకొని వస్తే ఎట్టిపరిస్థితుల్లో పరీక్ష రాసేందుకు వీళ్లేదని చెప్పేశారు. ఇక చేసేదేమి లేక విద్యార్థినిలు హిజాబ్ తీసేసి పరీక్ష రాశారు. అనంతరం ఈ విషయంపై విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు మంత్రి మహమూద్ అలీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోరారు. ఇప్పుడు తాజాగా మంత్రి మహమూద్ అలీ స్పందించి ఈ విషయంపై ఇలా వ్యాఖ్యానించారు.

## టీ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష

(మొదటిపేజీ తరువాయి)

ఓటమి పాలయ్యారు. ఇక్కడ బీఆర్ఎస్ ప్లాన్ పూర్తిస్థాయిలో సక్సెస్ అయినట్లు అయింది. కట్ చేస్తే... మళ్లీ రేవంత్ రెడ్డి కొడంగల్ పై కన్నేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు చెక్ పెట్టే దిశగా పావులు కదిపే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో సీనియర్ నేత గుర్నాథ్ రెడ్డితో మరోసారి భేటీ అయ్యారు. కాంగ్రెస్ లో చేరికకు కూడా రంగం సిద్ధమైంది. ఇది కాస్త కొడంగల్ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మరికొద్దిరోజుల్లోనే తెలంగాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ప్రధాన పార్టీలన్నీ రేసు గుర్రాలపై ఫోకస్ పెట్టడమే కాదు... ప్రభావితం చేసే నేతలతో కూడా మంతనాలు చేస్తోంది. ఈ క్రమంలోనే... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దూకుడు పెంచుతున్నారు. పలు జిల్లాల నుంచి చేరికలు కూడా మొదలయ్యాయి. ఇదే టైంలో... తన సొంత నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డిని రేవంత్ రెడ్డి కలిశారు. పార్టీలో చేరాలని ఆహ్వానించారు. అయితే ఇందుకు గుర్నాథ్ రెడ్డి ఓకే అన్నట్లు తెలుస్తోంది. శనివారం గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని సమాచారం. ఇక గుర్నాథ్ రెడ్డి కుమారులు కూడా బీఆర్ఎస్ ను వీడి... కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలుస్తోంది. నిజానికి రాజకీయంగా గురునాథ్ రెడ్డి.. రేవంత్ రెడ్డి బద్ధ శత్రువులు. గతంలో టీడీపీ నుంచి రేవంత్ రెడ్డి... కాంగ్రెస్ నుంచి గురునాథ్ రెడ్డి రేస్ లో ఉండేవారు. ఇరువర్గాల మధ్య నిత్యం వార్ నడిచేది. ఈ సీటు నుంచి గురునాథ్ రెడ్డి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాష్ట్ర విభజన తర్వాత... ఆయన కాంగ్రెస్ ను వీడి... బీఆర్ఎస్ లోకి వచ్చారు. ఈ ఎన్నికల్లో టీడీపీ తరపున బరిలో ఉన్న రేవంత్ రెడ్డి విజయం సాధించారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోకి రావటంతో కొడంగల్ లో సీన్ మారింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో(2018) ఆయన కాంగ్రెస్ లో నుంచి బరిలో ఉండగా.. గురునాథ్ రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ దక్కలేదు. ఈ స్థానం నుంచి పట్నం నరేందర్ రెడ్డికి ఛాన్స్ ఇచ్చారు. ఈ సమయంలో గురునాథ్ రెడ్డి అసంతృప్తికి గురి అయినప్పటికీ... నరేందర్ రెడ్డి విజయం కోసం పని చేశారు.

దీంతో రేవంత్ రెడ్డి ఓటమిపాలయ్యారు. అయితే ఆ తర్వాత గురునాథ్ రెడ్డి పార్టీలో యాక్టివ్ గా ఉన్నప్పటికీ.. క్రమంగా దూరంగా ఉండిపోయారు. పెద్దగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనటం లేదు. ఇటీవల షర్మిలతో కూడా భేటీ అయ్యారు. అయితే ఆయన ఆ పార్టీలోకి వెళ్తారని భావించినప్పటికీ అలా జరగలేదు. ఇక రేవంత్ రెడ్డి గతంలో కూడా గుర్నాథ్ రెడ్డితో చర్చలు జరిపినప్పటికీ...చేరికపై క్లారిటీ రాలేదు. తాజా భేటీతో మాత్రం... చేరికకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ కు వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా షాక్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఇప్పట్నుంచే ఆపరేషన్ షురూ చేసినట్లు స్పష్టమవుతోంది. మొత్తం ఎన్నికలకు ముందే కొడంగల్ అడ్డాలో ప్రధాన పార్టీలు కారాలు మిరియాలు దువ్వుతున్నాయి.

## జూలై 7 తర్వాతే తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

వారం తెలంగాణకు వస్తారని, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు ప్రజాభిమానాన్ని చురగొంటారని కథనాలు రాసుకొచ్చాయి. అయితే, ఇదంతా జరిగి నెలన్నర కావొస్తోంది. ఇప్పటికి అగ్రనేతలెవరూ రాలేదు. కాకపోతే కర్నాటక విజయం తర్వాత కొన్ని సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టింది ఏఐసీసీ. ఏఐసీసీ కార్యదర్శుల హోదాలో తెలంగాణ వ్యవహారాల ఇంచార్జులుగా వున్న వారిని మార్చి కొత్త వారిని నియమించింది. ఇక ఈక్రమంలో గత 90 రోజులుగా పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ శాసన సభాపక్షం నేత మల్లు భట్టవిక్రమార్కకు వెన్నుదన్నుగా ప్రియాంక రంగంలోకి దిగుతారని ప్రచారం జరిగింది. పాదయాత్ర ముగింపుగా ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సభకు ప్రియాంక గాంధీని ఆహ్వానిస్తున్నట్లుగా చెప్పుకున్నారు. కానీ తాజాగా కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఢిల్లీ పర్యటన తర్వాత ఇదేదీ నిజం కాదన్నట్లు తేలిపోయింది. జూన్ నెలలో ప్రియాంక తెలంగాణకు రావడం లేదని తేలిపోయింది. అటు రాహుల్ గాంధీ ఏమో అమెరికా పర్యటనలో వున్నారు. ఆయనా వచ్చే ఛాన్స్ లేదు. ఇటు ప్రియాంక జులై 7 తర్వాత తెలంగాణకు వస్తానని చెప్పారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. దాంతో భట్టి పాదయాత్ర ముగింపు సభకు అగ్రనేతలెవరూ వచ్చే అవకాశాలు లేనట్లేనని పరిశీలకులు అంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉత్సాహంపై ప్రియాంక నీళు ్ళ జల్లినట్లేనని గాంధీభవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇక్కడ ఓ ఆసక్తికరమైన అంశం కనిపిస్తోంది. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనను కలిసినపుడు మీ సోదరుడు పార్టీలోకి వస్తున్నారా అని ప్రియాంక అడిగినట్లు తెలుస్తోంది. దీనికి సమాధానంగా అందరూ పార్టీలోకి వస్తారంటూ నర్మగర్భ సమాధానం చెప్పారు వెంకటరెడ్డి.

ఈ లెక్కన కొంతకాలంగా బీజేపీలో అంతగా యాక్టివ్‌గా లేని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి సొంతగూటికి చేరుకుంటారా అన్న సందేహం మొదలైంది. తెలంగాణ వ్యవహారాలను మరీ ముఖ్యంగా ఎలెక్షన్ మేనేజ్ మెంటును కర్నాటక పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డికే శివకుమార్‌కు కట్టబెడుతున్నట్లు వార్తలొస్తున్నాయి. మనీ సర్దుబాటు దగ్గర నుంచి ఆపరేషన్ ఆకర్ష నిర్వహణ దాకా డికే సిద్ధహస్తుడని పేరుంది. ఈ ఉప్పందడంతోనే తెలంగాణ కాంగ్రెస్ నేతలు పలువురు బెంగళూరుకు క్యూ కట్టినట్లు తెలుస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇదివరకే నాలుగు సార్లు బెంగళూరు వెళ్ళి వచ్చారు. పొన్నం ప్రభాకర్ లాంటి వారు సైతం అదే పనిలో వున్నారు.

ఇక ఆశ్చర్యమేమిటంటే తెలం గాణలో రాజకీయ అదృష్టాన్ని వెతుక్కుంటూ ఏపీలోని కడప నుంచి వచ్చిన షర్మిల సైతం రెండు సార్లు బెంగళూరు వెళ్ళి డికేని కలిసి వచ్చారు. దానిని ఆమె తిరస్కరించినా ఆ ఊహాగానాలకు తెరపడకపోవడం విశేషం. తన తండ్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆప్తుడవడం వల్లనే తాను డికేని కలిసినట్లు షర్మిల చెప్పుకుంటున్నారు. అయితే, తన సోదరుడు, ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డితోపాటు షర్మిలకు బెంగళూరులో భారీ ఎత్తున ఆస్తులున్న విషయం ఇక్కడ ప్రస్తావనార్హమేనని చెప్పుకోవాలి. కర్నాటకలో యూజ్ చేసి, మంచి ఫలితాలు రాబట్టిన మరో ఫార్ములాను తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వాడుకునే అవకాశం వున్నట్లు వెంకటరెడ్డి మాటల్లో వెల్లడైంది. ఎన్నికలకు చాలా ముందుగానే దాదాపు 50 నుంచి 60 శాతం అభ్యర్థుల పేర్లను ఖరారు చేయడం ద్వారా వారు వారి నియోజకవర్గంలో చాలా ముందుగానే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే వెసులుబాటు కల్పించాలని పార్టీ హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎన్నికలకు 2 లేదా 3 నెలల ముందే 60 శాతం సీట్ల ప్రకటన ఉంటుందని వెంకటరెడ్డి.. ప్రియాంకతో భేటీ తర్వాత చెప్పారు. ఇక అగ్రనేతల పర్యటనల విషయంలోను ప్లానింగ్ జరుగుతున్నట్లు బోధపడుతోంది. 3 నెలల్లో తెలంగాణలోని 33 జిల్లాల్లో పర్యటించేలా రాష్ట్రానికి సమయం కేటాయించాలని ప్రియాంకను తాను కోరినట్లు వెంకటరెడ్డి చెబుతున్నారు. జులై 7 తర్వాత తెలంగాణకు వస్తానని ప్రియాంక.. వెంకటరెడ్డి ప్రతిపాదనకు సూత్రప్రాయంగా ఓకే చెప్పినట్లు భావించాలి.

ఇక చేరికల విషయంలో టీపీసీసీ ప్లానింగ్ పక్కాగా కనిపిస్తోంది. అయితే, బోలెడు ఆశలు పెట్టుకున్న ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంకా ఎటూ తేల్చకపోవడంపై టీపీసీసీ నేతలు లోలోపల టెన్షన్ పడుతున్నా.. పైకి మాత్రం గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పొంగులేటితోపాటు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని, కేవలం సభ నిర్వహన తేదీపైనే ఇంకా క్లారిటీ రావడం లేదని చెబుతున్నారు. అయితే, జూన్ 14వ తేదీనే తాను ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత వారం చెప్పారు. కానీ ఆ తేదీ దాటిపోయినా ఆయన నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. తాజాగా ఆయన ఏం ఆలోచన చేస్తున్నారన్నదానిపై కాంగ్రెస్ నేతలతోపాటు బీజేపీ నేతలు కూడా ఆత్రంగా ఎదురు చూస్తున్నారు.

## లీకేజీ వీరుడు కేటీఆర్

(మొదటిపేజీ తరువాయి)

కమీషన్ సర్కార్, ఇక్కడ బీఆరెస్ ది 30 శాతం కమీషన్ సర్కార్. బెల్లంపల్లి ఎమ్మెల్యే గురించి మాట్లాడేందుకు నాకే సిగ్గనిపిస్తుంది. పక్కన కూర్చోబెట్టుకోవడానికి కేసీఆర్ కు ఏమనిపించడంలేదా ? దేశమంతా ఎమ్మెల్యే చరిత్ర తెలిసినా కేసీఆర్ కు తెలియడంలేదా? అక్కడ ఉన్నది దుర్బుద్ధి చిన్నయ్యా? దుర్గం చిన్నయ్యా? దండుపాళ్యం ముఠా శాండ్, ల్యాండ్, మైన్ అవినీతిలో ఎక్కడ చూసినా బీఆరెస్ నేతలే. నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగం పెరిగిపోయింది. టీఎస్పీఎస్సీ కమిషన్ లోపభూయిష్టంగా ఉంది. టీఎస్పీఎస్సీ కమిషన్ సభ్యుల నియామకాలపై హైకోర్టు ప్రభుత్వానికి చీవాట్లు పెట్టింది. పారదర్శకంగా నియామకాలు చేపడుతున్నామన్న ప్రభుత్వానికి ఇది చెంపపెట్టని అన్నారు. అనర్హులైన సభ్యులతో జరిగిన అన్ని నియామకాలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తోంది. ప్రశ్నాపత్రాల లీకేజీలో కోట్లు చేతులు మారాయి. ఇప్పటికే ఈడీ కేసు నమోదు చేసింది. సీబీఐ కేసు నమోదు చేసి విచారించాలి. పేపర్ లీకేజీకి కారణం మంత్రి కేటీఆర్. మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి. పేపర్ లీకేజీకి కారణమైన టీఎస్పీఎస్సీ చైర్మన్, సభ్యులను తొలగించాలని అన్నారు.

## ఎయిర్ ఫోర్స్ అకాడమికి రాష్ట్రపతి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ చేరుకున్నారు. శనివారం దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ (సిజిపి) కార్యక్రమానికి రాష్ట్రపతి ముఖ్య అతిథిగా వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి, ఇతర నేతలు స్వాగతం పలికారు. భారత వైమానిక దళం (ఎంఈ)లోని వివిధ శాఖలకు చెందిన ఫ్లైట్ క్యాడెట్‌ల ఛాలెంజింగ్ ప్రీ-కమిషనింగ్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసినందుకు గుర్తుగా పూర్తి సైనిక వైభవంతో 211వ కోర్సు అఉఖ ంఈంలో నిర్వహించబడుతుందని రక్షణ శాఖ వెల్లడించింది. శిక్షణ పొందిన 119 ఫ్లైయింగ్ ఎయిర్ ట్రైనీ క్యాడెట్లు ఉండగా, వీరిలో 75 మంది గ్రౌండ్ డ్యూటీ ట్రైనీ క్యాడెట్లు ఉన్నారు. వీరితో పాటు శిక్షణ పొందిన మరో 8 మందితో పాటు, ట్రైనింగ్ పొందిన వారిలో ఇద్దరు వియత్నాం దేశానికి చెందిన క్యాడెట్లు కూడా ఉన్నారు. పాసింగ్ అవుట్‌కి రివ్యూయింగ్ అధికారిగా వచ్చారు ద్రౌపది ముర్ము. ఈ పరేడ్లో గ్రాడ్యుయేట్ అయిన వారి నుంచి గౌరవ వందనం స్వీకరించనున్నారు రాష్ట్రపతి ముర్ము. అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇక ఇకపోతే, పరేడ్‌కి రివ్యూయింగ్ అధికారిగా రాష్ట్రపతి వ్యవహరించడం ఎయిర్ ఫోర్స్ అకాడమీ చరిత్రలో ఇది మొదటి సారి. రాష్ట్రపతి ముర్ముతోపాటే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ సీఎస్ శాంత కుమారి హాజరుకానున్నారు.

## మరో నెల నాన్చుడేనా

(మొదటిపేజీ తరువాయి)

మారాయి. గత శనివారం మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లు రవితో జూపల్లి, కూచుకుళ్ల దామోదర్ రెడ్డితో మరో నేత భేటీ అయి మంతనాలు జరిపారు. కర్నాటక పీసీసీ చీఫ్? డీకే శివకుమార్ నుంచి పిలుపు రావడంతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు బెంగళూరుకు వెళ్లారు. అక్కడ ఏమేం విషయాలు మాట్లాడుకున్నారనేది తెలియలేదు. బెంగళూరు సమావేశం ముగిశాక ఆదివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పొంగులేటి, జూపల్లి భేటీ అయ్యారు. కోమటిరెడ్డి నివాసానికి శ్రీధర్ బాబుతో కలిసి పొంగులేటి చ్చారు. పొంగులేటి మీడియా కంట పడకుండా వెళ్లిపోగా.. జూపల్లి మీడియాతో మాట్లాడుతూ..'టీ తాగడానికి మాత్రమే కోమటిరెడ్డి దగ్గరికి వచ్చాను. ఏ పార్టీలో చేరుతామనేది ఇంకా డిసైడ్ కాలేదు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాను'అని చెప్పారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 సీట్లు కోరే అవకాశం ఉంది. ఆ జిల్లాలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ముఖ్యంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి సొంత జిల్లా కావడం గమనార్హం. దీనితో పాటు ఆయన కంటోన్మెంట్ సీటునూ తన వర్గానికే కేటాయించాలని పొంగులేటి కోరుతున్నట్టు సమాచారం. మొత్తంగా ఆయన 11 సీట్లు కోరుతున్నారు. సహజంగా ముహూర్తాలు నమ్మే పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఈ నెల 14వ తేదీన ఏకాదశి తిథితో కూడిన అశ్వనీ నక్షత్రం ఉండటంతో విజయం కలుగుతుందని భావించారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు అసలు విషయాన్ని వెల్లడిస్తానని 9వ తేదీన ఖమ్మంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటించారు. ముందుగా వెల్లడించిన 14వ తేదీ రోజు విషయాన్ని ప్రకటించక వాయిదా వేశారు. ఎప్పుడనేది ఇంకా చెప్పనేలేదు. తర్వాత ఆషాడమాసం స్టార్టవుతుంది. సో ఇప్పట్లో మంచి మూహూర్తాలు లేవు. ముహూర్తాల కోసం పొంగులేటి ఇంకా నెల రోజులు ఆగాల్సిందే. అప్పటికి ఎన్నికల హడావుడి మరింత ఊపందుకుంటుంది. ఇంతకూ పొంగులేటి ఏం చేయబోతున్నారు..? ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది తెలియక క్యాడర్ గందరగోళంలో పడింది. పొంగులేటి నిర్ణయం కోసం మాజీ మంత్రి జూపల్లి కూడా వెయిటింగ్ లో ఉన్నారు.

## ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలుపు మాదే

(మొదటిపేజీ తరువాయి)

పార్టీకి ప్రజలు ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని దీన్ని టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మరియు కాంగ్రెస్ పార్టీ వాళ్లు జీర్ణించకపోలేకపోతున్నారని అందులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ బిజెపి పార్టీ గ్రాఫును తగ్గించే ప్రయత్నంలో మోడీ తనకు స్నేహితుడని అత్యంత సన్నిహితుడని ఈ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు అందులో భాగంగా ఉదాహరణకు జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఏ రకంగా మద్దతు ఇచ్చారు ప్రజలకు వివరించారు.

## సంపాదకీయం

### నేములో..ఏముంది...

భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ పేరు మీద దేశ రాజధానిలో ఉన్న మ్యూజియం పేరును కేంద్రం మార్చింది. నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును.. ప్రధానమంత్రుల మ్యూజియంగా నామకరణం చేస్తూ తాజాగా మోదీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మ్యూజియంకు ఉపాధ్యక్షుడిగా ఉన్న రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మ్యూజియం పేరు మార్చాలని నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సాంస్కృతిక శాఖ వర్గాలు వెల్లడించాయి. ఎన్నో ఏళ్లుగా నెహ్రూ పేరు మీద ఉన్న మ్యూజియం పేరును మార్చడాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో తప్పుపట్టింది. ఢిల్లీలో జవహర్‌లాల్ నెహ్రూ అధికారిక నివాసంగా ఉన్న తీన్‌మూర్తి భవన్ చుట్టూ తాజా రగడ మొదలైంది. ఈ భవనంలో ఉన్న నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును.. ప్రధానమంత్రుల మ్యూజియంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మ్యూజియంకు ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. దేశానికి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరకు.. అందరు ప్రధానమంత్రులు దేశానికి చేసిన సేవలు, వాళ్లు ఎదుర్కొన్న సవాళ్లకు సంబంధించి అన్ని విషయాలను మ్యూజియం ప్రతిబింబిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. అందుకే ఈ మ్యూజియం పేరు మార్చాలని తీసుకున్న నిర్ణయం సరైందేనని స్పష్టం చేశారు. ప్రధానమంత్రులు అంటే ఓ సంస్థ అని అభివర్ణించిన రాజ్‌నాథ్.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పదవిని అలంకరించిన ప్రధానులు అందరి ప్రయాణాన్ని రెయిన్ బోతో పోల్చారు. మ్యూజియం అందంగా ఉండాలంటే ఇంద్ర ధనస్సు లోని రంగులన్నీ సమపాళ్లలో ఉండాలని వెల్లడించారు.నెహ్రూ మ్యూజియం పేరు మార్చుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీజేపీ ప్రభుత్వానికి ఉన్న అల్ప బుద్ధి, నిరంకుశ మనస్తత్వాన్ని తెలియజేస్తోందని.. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఎలాంటి చరిత్ర లేని వారే ఇతరుల చరిత్రను చెరిపేస్తారని విమర్శించారు.59 ఏళ్లకు పైగా అంతర్జాతీయ మేధో భాండాగారంగా విరాజిల్లుతూ.. ఎన్నో విలువైన పుస్తకాలకు నిలయంగా ఉన్న మ్యూజియం పేరు మార్చడం బీజేపీ సర్కార్‌కు తగదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ మండిపడ్డారు. సంకుచిత మనస్తత్వం, ప్రతీకారానికి మోదీ మారుపేరుగా నిలుస్తున్నారని దుయ్యబట్టారు. అభద్రతా భావంతో ఉండే ఓ అల్పవ్యక్తి విశ్వగురువు అని ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నారని నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.నెహ్రూ మ్యూజియం పేరు మార్పుపై కాంగ్రెస్ చేస్తున్న తీవ్ర విమర్శలను బీజేపీ కూడా అదే స్థాయిలో తిప్పికొట్టింది. ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడం హస్తం పార్టీ మానుకోవాలని హితవు పలికింది. గొప్ప గొప్ప నాయకులు కూడా భారతదేశానికి సేవ చేశారని.. దాన్ని కాంగ్రెస్ పార్టీ అంగీకరించడం లేదని మండిపడింది. మ్యూజియం పేరు మార్పు అనేది రాజకీయాలకు అతీతంగా తీసుకున్న నిర్ణయమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధాన మంత్రులుగా చేసిన.. సొంత నేతలను కూడా హస్తం పార్టీ అవమానించిందని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సుదాన్షు త్రివేది ఆక్షేపించారు.

## అప్సర కేసులో విస్తుపోయే నిజాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్ నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిన సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో సినిమాను మించిన ట్విస్ట్‌లు వెలుగులోకి వస్తున్నాయి. అయితే.. పూజారి సాయికృష్ణకు పోలీసుల కస్టడీ ముగియనుండటంతో.. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. కాగా... ఈ సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులకు విస్తుపోయే నిజాలు తెలిసాయి. పూజారి సాయికృష్ణ.. తన ప్రియురాలు అప్సరను శంషాబాద్‌లో చంపి.. తన కారులో తీసుకొచ్చి



మ్యాన్ హోల్‌లో పూడ్చేశాడు. ఈ కేసులో సాయికృష్ణను పోలీసులు గురువారం రోజు కస్టడీలోకి తీసుకున్నారు. కాగా.. సాయికృష్ణ కస్టడీ శనివారం ముగియనుండటంతో.. ఈరోజు శంషాబాద్ మండలం సుల్తాన్‌పూర్ వద్ద అప్సరను హత్య చేసిన ప్రదేశానికి, అక్కడి నుంచి పాతిపెట్టిన స్థలానికి సాయికృష్ణను తీసుకెళ్లి సీన్ రీ కన్‌స్ట్రక్ట్ చేశారు. ఆ స్థలాల్లో పోలీసులు కీలక ఆధారాలు సేకరించినట్టు సమాచారంనిందితుడు సాయికృష్ణ అప్సరను హత్య చేయడానికి 15 రోజుల ముందే పక్కాగా ప్లాన్ వేసుకున్నాడు. హత్య ఎలా చేయాలి..? శవాన్ని ఎక్కడ పూడ్చేయాలి..? సాక్ష్యాధారాలు దొరకకుండా ఏం చేయాలి..? లాంటి విషయాలపై పక్షం రోజుల ముందే పక్కాగా ఓ ప్లాన్ సిద్ధం చేసుకున్నాడు. సాయికృష్ణ పూజారిగా చేస్తున్న బంగారు మైసమ్మ గుడి వెనక ఉన్న ఆసుపత్రి వద్ద ఏకంగా 20 అడుగుల గుంత తీయించాడు. అయితే.. అది గమనించిన ఆసుపత్రి సిబ్బంది సాయికృష్ణను వారించడంతో.. వెంటనే గుంతను పూడ్చివేయించాడు.అనంతరం.. ప్లాన్‌లో కొన్ని మార్పులు చేసి.. అనుకున్న విధంగానే అప్సరను ట్రాప్ చేసి హత్య చేశాడు. ప్లాన్‌లో చేసిన ఛేంజ్ ప్రకారం.. డ్రైనేజీ మ్యాన్ హోల్ వద్ద స్థలం ఉండటంతో.. అక్కడే అప్సర మృతదేహాన్ని పూడ్చిపెట్టాడు. అనంతరం.. ఎవ్వరికీ డౌట్ రాకుండా.. సాక్ష్యాలు దొరకకుండా ఉండేందుకు.. మ్యాన్‌హోల్ వద్ద రెండు లోడ్‌ల మట్టి పోయించాడు. అక్కడితో ఆగకుండా దానిపై కాంక్రీట్ వేసి పూర్తిగా మూయించేశాడు. నిందితుడు సాయికృష్ణ టిప్పర్ ద్వారా మ్యాన్ హోల్‌పై మట్టి పోయించగా.. ఆ టిప్పర్ యజమానిని, కూలీని పిలిచి పోలీసులు వారి నుంచి స్పాట్‌లో స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు.పూజారి సాయికృష్ణ చేసిన ఈ హత్య కేసులో బయటపడుతున్న ఒక్కో ట్విస్ట్.. క్రైమ్ మూవీని మించి ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటికే పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలను పేర్కొన్నారు. అవే కాకుండా.. వాళ్ల కుటుంబాలు కూడా ఎవ్వరికీ తెలియని నిజాలను బయటపెడుతూ ఎప్పటికప్పుడు ఆశ్చరపరుస్తూనే ఉన్నారు. ఇంకా.. ఈ కేసు ఓ కొలిక్కి వచ్చే సమయానికి ఈ కేసులో ఇంకెన్ని ట్విస్టులు బయటికి వస్తాయోనని పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు

# ట్రిపుల్ ఐటీలో ఏమౌతోంది

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. తక్షణమే జోక్యం చేసుకోవాలని వైస్ చాన్సలర్ కు గవర్నర్ సూచించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. ఉన్నత విద్యను అభ్యసించి సవాళ్లు ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితమే యూనివర్సిటీలో దీపిక అనే విద్యార్థిని బాత్ రూంలో కిటికీకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోగా.. ఆ ఘటనను మరువక ముందే అనుమానాస్పద స్థితిలో హాస్టల్ భవనం పై నుంచి మరో విద్యార్థిని చనిపోయింది. ఇద్దరు విద్యార్థినులు కూడా ప్రీ యూనివర్సిటీ కోర్సు మొదటి సంవత్సరం చదువుతున్నారు. బుధవారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన లిఖిత హాస్టల్ భవనం నాలుగో అంతస్థు నుంచి కింద పడింది. గమనించిన ట్రిపుల్ ఐటీ సిబ్బంది వెంటనే ఆమెను క్యాంప్‌సలోని ఆస్పత్రికి.. తర్వాత భైంసాకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో.. నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే లిఖిత మృతి చెందింది. భవనం పై నుంచి పడటంతో ఆమె వెన్నుపూసకు బలమైన గాయాలయ్యాయి. లిఖిత మృతికి కారణాలు స్పష్టంగా తెలియడం లేదు. ఆమె యూట్యూబ్ చూస్తూ ప్రమాదవశాత్తు భవనం సైడ్ వాల్ పై నుంచి కింద పడిందని, విద్యార్థినిది ఆత్మహత్య కాదని వీసీ వెంకటరమణ ప్రకటించారు. కుక్కలు వెంట పడటంతో లిఖిత భయంతో భవనం పైకెక్కిందని, అక్కడి నుంచి కింద పడిపోయిందని మరికొంత మంది చెబుతున్నారు. క్యాంప్‌సలో విద్యార్థులు చనిపోతున్నా.. ట్రిపుల్ ఐటీ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోకపోవడం.. మరణాలకు సంబంధించి సరైన సమాచారాన్ని వెల్లడించకుండా గోప్యంగా ఉంచుతుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది నుంచి బాసర ట్రిపుల్ ఐటీని సమస్యలు వెంటాడుతున్నాయి. అయితే వరుస ఘటనలపై అధికారులు విచారణ జరిపి కేసులు దులుపుకుంటున్నారే తప్ప.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వారం రోజుల క్రితమే విద్యార్థుల స్టడీ మెటీరియల్‌ను సిబ్బంది బయట పడేసిన వ్యవహారం వివాదాస్పదమైంది. ఇంతలోనే క్యాంప్‌సలో ఇద్దరు విద్యార్థులు చనిపోయారు. గత ఏడాది రాథోడ్ సురేష్, భాను ప్రసాద్ అనే విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.మెస్‌లో పురుగుల అన్నం పెడుతున్నారని, కనీస సౌకర్యాలు లేవని విద్యార్థులు చేపట్టిన శాంతియుత ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తాజాగా గవర్నర్ నివేదిక కోరడంతో.. వీసీ ఏం చెబుతారోనన్న ఆసక్తి ఏర్పడింది.

# ఏసీబీ వలలో తెలంగాణ వర్శిటీ వీసీ

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. గత కొంతకాలంగా తెలంగాణ యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణ నేపథ్యంలో ఏసీబీ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగాలు యూనివర్సిటీలో సోదాలు నిర్వహించాయి. ఆరోపణలకు తగ్గట్లే అక్రమ నియామకాలు, అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఏసీబీ నిర్ధారించుకున్నట్లు తెలుస్తోంది. అయితే తాజాగా పరీక్షా కేంద్రం ఏర్పాటు కేసం ఓ వ్యక్తి నుంచి వీసీ రవీందర్ గుప్తా డబ్బులు డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే బాధితుడు శంకర్ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. డబ్బులు ఇస్తానని చెప్పమని.. బాధితుడికి సూచించారు. బాధితుడు శంకర్ అధికారులు చెప్పినట్లుగా చేయగా.. శనివారం ఉదయం హైదరాబాద్ లోని వీసీ నివాసానికి వెళ్లి రవీందర్ గుప్తాకు డబ్బులు ఇవ్వబోయాడు. అదే సమయంలో ఏసీబీ అధికారులు వచ్చి 50 వేల రూపాయల లంచం తీసుకుంటున్న వీసీని పట్టుకున్నారు. అనంతరం ఆయన ఇంట్లో తనిఖీలు కూడా నిర్వహించి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీసీ రవీందర్ గుప్తాను అదుపుకులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఏసీబీ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన వెలువడలేదు. నిజామాబాద్ జిల్లాలోని డిచ్ పల్లి సమీపంలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక సోదాలు చేశారు. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ భవనంలో సోదాలు చేశారు. అనినీతి ఆరోపణల రావడం వల్ల విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. అకౌంట్ సెక్షన్, ఏవో సెక్షన్, ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్లలో సోదాలు చేశారు. యూనివర్సిటీలోని కళాశాల భవనాల్లోనూ విజిలెన్స్ దాడులు జరిగాయి. ఈసీ మెంబర్లకు, వీసీకి మధ్య నెలకొన్న గొడవలపై కూడా అధికారులు దృష్టి సారించారు. యూనివర్సిటీలో అక్రమ నియామకాలు, అక్రమ లావాదేవీలు జరిగాయని ఈసీ చర్యలకు దిగింది. వీసీ రవీందర్ గుప్తా అక్రమాలకు పాల్పడ్డారని రిజిస్ట్రార్‌ను మారుస్తామని ఈసీ ప్రకటించింది. దీనికి వ్యతిరేకంగా కొత్త రిజిస్ట్రార్‌ను నియమిస్తూ వీసీ నిర్ణయం తీసుకున్నారు. దీంతో యూనివర్సిటీలో అడ్మినిస్ట్రేషన్ గందరగోళంగా మారింది. ఈసీ మెంబర్లకు, వీసీకి మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. అక్రమ నియామకాలు, లావాదేవీలు జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తడంతో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తాజాగా రంగంలోకి దిగారు.హైదరాబాద్‌లోని రూసా భవనంలో జూన్ నెల 3వ తేదీన పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఇటీవల తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన పరిణామాలు, గతంలో పాలక మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై కూలంకషంగా చర్చించారు. ఆ 60వ పాలక మండలి సమావేశానికి వీసీ రవీందర్ మరోసారి డుమ్మాకొట్టారు. వీసీ అక్రమాలు చేశారని, దానిపై విచారణ కమిటీ వేయాలని సమావేశంలో పాలకమండలి మెంబర్లు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. వీసీ చేసిన అక్రమ నియామకాలు, ఇతరుల పేర్ల మీద బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేయడం, దినసరి ఉద్యోగం కింద పని చేసిన వారికి ఈసీ అనుమతి లేకుండానే బ్యాంకు నుంచి రూ.28 లక్షలు చెల్లించిన అంశాలకు సంబంధించి కమిటీని వేసి చర్యలు తీసుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు

# సచివాలయంలో వంద రోజుల కంటి వెలుగు సంబురం

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు హరీశ్ రావు,ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాక**

వంద రోజుల కంటి వెలుగు సంబురాలు బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి హరీశ్ రావు, మంత్రులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్,ఝాఓూఎఆఅ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ తో కలిసి కేక్ కట్ చేశారు. పథకం విజయవంతంగా 100 రోజులు పూర్తి చేయడం పట్ల మంత్రి హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆశా వర్కర్లకు కేక్ కట్ చేసి తినిపించి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. కంటి వెలుగు విజయవంతంగా నిర్వహించేందుకు పాల్పంచుకున్న వైద్యారోగ్య శాఖ సహా సహకరించిన ఇతర శాఖలు, ప్రజా ప్రతినిధులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అలోచనతో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “కంటి వెలుగు’ కార్యక్రమం ఈరోజు 100 రోజులు పూర్తి చేసుకొని, లక్ష్యానికి మించి కంటి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. నివారింపదగిన, అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మందికి కంటి వెలుగును ప్రసాదించిందన్నారు. ఎవరూ అడగక ముందే ఈ పథకం ప్రారంభించి, మానవత్వాన్ని చాటుకున్న గొప్ప మనసు సీఎం గారిది అన్నారు. గ్రామాలకు వైద్య సిబ్బంది వచ్చి, ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అద్దాలు అందించే కార్యక్రమం ప్రపంచంలో తెలంగాణలో మినహా మరెక్కడా లేదన్నారు.

ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి 61 లక్షల మందికి కంటి పరీక్షలు చేసారు. ఇందులో దృష్టి లోపం ఉన్న 40.59 లక్షల మందికి అంటే 25.1 శాతం మందికి గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగింది. ఇందులో 22.51 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందించారు. 18.08 లక్షల ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. మొత్తంగా ఇప్పటికే 24 జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమం పూర్తయింది. మిగిలిన 9 జిల్లాలో కూడా ఇదే స్ఫూర్తి నీ కొనసాగిస్తూ కంటి వెలుగు పరీక్షలు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యల పై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మార్గదర్శనంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా గత జనవరి 18 నుంచి వంద రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. స్క్రీనింగ్ పూర్తి చేసిన తర్వాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూశారు. క్యాంపుల నిర్వహణ ప్రణాళికతో నిర్వహించారు. కంటి వెలుగు పూర్తయిన జిల్లాలో సిబ్బందిని తిరిగి తమ రెగ్యులర్ విధులకు పంపిస్తూ మిగిలిన జిల్లాలలో సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, వాహన సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు.డీఎంహెచ్వోలు, డిప్యూటీ డీఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆపీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కంటి వైద్యులు, సూపర్వైజర్లు, ఏన్ఎంలు, ఆశాలు, డీఈవోలు సహా, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, ప్రజా( పతినిధులు కృషి చేశారు.సచివాలయంలో నిర్వహిం చిన వంద రోజుల కంటి వెలుగు సంబరాలలో మంత్రులు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్ తో పాటు వైద్యారోగ్య శాఖ సెక్రెటరీ రిజ్వి, హెల్త్ కమిషనర్ శ్వేత మహంతి, డి హెచ్ శ్రీనివాసరావు, టివివిపి కమిషనర్ అజయ్ కుమార్, టిఎస్ఎంఎస్ ఐడిసి ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ స్వరాజ్య లక్ష్మి, ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా ఏఎన్ఎంలు పాల్గొన్నారు. సందర్భంగా వారి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణకు కేంద్రం రూ. 1.78 లక్షల కోట్లు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కేంద్రం నుంచి తెలంగాణకు ఎటువంటి సాయం అందడం లేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెందిన మంత్రులు ప్రకటనలు చేస్తూండటంపై తెలంగాణ బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఈ ఆరోపణల్ని ఖండిచేందుకు ప్రజల ముందు.. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధుల వివరాలను బయట పెట్టారు. “రిపోర్టు టూ పీపుల్” పేరుతో తెలంగాణ ప్రజల ముందు ఈ వివరాలు వెల్లడిం చారు. రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా, ఏజెన్సీల ద్వారా ఎంత అప్పులు ఇచ్చామో ప్రజల ముందు పెడుతున్నట్లు చెప్పారు. గతంతో పోలిస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే పన్నుల శాతం పెరిగిందని కిషన్ రెడ్డి తన రిపోర్టులో తెలిపారు. రాష్ట్రాలకు సంపూర్ణ సహకారంలో భాగంగా తెలంగాణకు కేంద్రం రూ. 1.78 లక్షల కోట్లు ఇచ్చిందని చెప్పారు. రోడ్ల కోసం రూ.1.08 లక్షల కోట్లు, రైల్వేల కోసం రూ. 32,823 కోట్లు కేటాయించిందని చెప్పారు. 2020 నుంచి 2022 కరోనా కాలంలో ఇచ్చిన రూ.6,950 కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే తీరుస్తుదన్నారు. జీఎస్టీ పరిహారం కింద మొత్తం 15 వేల 329 కోట్ల రూపాయలు ఇచ్చింది. రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు రూ. 9.26 లక్షల కోట్లు వ్యక్తి గత ఋణాలు కేంద్రం ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో 5 లక్షల 27 వేల కోట్లు ఖర్చు చేసిందని తన రిపోర్టు ద్వారా కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు మీద కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35 లక్షల కోట్లు. పార్లమెంట్ నియోజకవర్గాల అభివృద్ధి నిధులు (ఎంపీ లాడ్స్) కింద రూ.983 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, సామాజిక మౌలిక సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ. 2250 కోట్లు ఇచ్చింది. రాష్ట్రాల పన్నుల వాటా పంపిణీని 32 శాతం నుంచి 42 శాతానికి పెంచింది.” అని కిషన్‌రెడ్డి తెలిపారు. “బస్తీ దవా ఖానాల కోసం తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.902 కోట్లు. 2014 నుంచి పన్నుల వాటా రూపంలో తెలంగాణకు అందిన మొత్తం రూ.1.60 లక్షల కోట్లు. నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా కేంద్రం.. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.6,438 కోట్లు. కరోనా టైంలో అత్యవసర ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్యాకేజీ కింద తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.685 కోట్లు.

## చేతివృత్తుల రుణాలను స్వర్ణకారులు సద్వినియోగం చేసుకోవాలి



పెద్దపల్లి - ప్రభాత సూర్యుడు : చేతివృత్తుల వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే రాయితీతో కూడిన రుణాలను స్వర్ణకారులందరు సద్వినియోగ పరచుకోవాలని ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ అన్నారు. ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని వివిధ బ్యాంక్ అధికారులతో స్వర్ణ కారులతో స్థానిక సిరి ఫంక్షన్ హాల్లో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న చేతివృత్తులదారులను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సబ్సిడీ రుణాలను అందిస్తున్నారని, అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే సబ్సిడీ రుణాలను అందించడానికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ మేనేజర్ మధుసూదనాచారి, బి ఐ ఎస్ హాల్ మార్క్ ప్రతినిధులు ప్రశాంతి, తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణచారి, పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్, శ్రీరామోజు రాజు, నాయకులు బసవపాత్రుని వెంకట నరసయ్య, కనపర్తి భాస్కరాచారి, విజయగిరి శ్రీనివాస్, కట్ట సదానందం, కందుకూరి ప్రకాష్ రావు, కొండపర్తి నరహరి కట్ట శ్రీధరాచారి, గాలిపెల్లి రమేష్, అధికారులు సంఖ్యలో స్వర్ణకారులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే సింహగిరి ప్రదక్షిణ విజయవంతం

–. స్వచ్ఛంద సంస్థల పాత్ర ప్రశంసనీయం

- సింహాచలం ఆలయ ఈవో డి భ్రమరాంబ

సింహాచలం- ప్రభాత సూర్యుడు : ఆందరి సహకారంతో గిరిప్రదక్షిణ ఉత్సవాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేద్దామని సింహాచలం ఆలయ ఈవో డి భ్రమరాంబ అన్నారు. శనివారం ఇక్కడ సింహాచలం దేవస్థానం పరిపాలన భవనం కార్యాలయంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఈవో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తొలుత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు గిరిప్రదక్షిణ ఏర్పాట్లును వారికి వివరించారు. గత ఏడాది ఎన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు, ఎవరు ఎక్కడ ఏటువంటి స్టాల్స్ యేర్పాటు చేశారన్న వివరాలు తెలియజేశారు. అనంతరం పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ లో తాము ఈ యేడాది కూడా పూర్తిస్థాయిలో భాగస్వాములు కానున్నట్లు చెప్పారు. చోడవరం ప్రాంతానికి చెందిన ఒక సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ తాము నూతన గోశాలలో 10, 000 మందికి అన్న ప్రసాదము ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. అలాగే మరికొన్ని సంస్థలు ప్రతినిధులు మాట్లా డుతూ పులిహోర, పొంగలి. దద్దోజనం, పాలు, మందులు, పండ్లు, బిస్కెట్లు. మజ్జిగ మంచినీరు అన్నప్రసాదాలు ఏర్పాటు చేస్తామని ఈఓ కి తెలిపారు. గత ఏడాది సుమారు 70 స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావడం జరిగిందని ఈ యేడాది వారందరి సహకారం తీసుకుందామని ఈఓ తెలిపారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులనుద్దేశించి ఆలయ ఈవో భ్రమరాంబ మాట్లాడుతూ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా దేవస్థానం నిర్దేశించిన ప్రాంతాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి భక్తులకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. అలాగే దేవస్థానం తరపున వసతి, మంచినీరు వంటి సదుపాయాలు సదరు సంస్థలకు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ యేడాది కొండ చుట్టూ సుమారు 27 దేవస్థానంస్టాల్స్ యేర్పాటు చేయ నున్నట్లు అలాగే కాలి నడకన సింహ గిరి ప్రదక్షిణ చేసిన భక్తులకు అన్ని సదు పాయాలు కల్పిస్తున్నట్లు ఈఓ తెలి పారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ గత ఏడాది గిరిప్రదక్షిణ ఉత్సవం పూర్తిస్థాయిలో విజయవంతం అయింది అన్నారు. ఈ ఏడాది కూడా అన్ని విభాగాలను సమన్వయం చేసు కుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు . లక్షల్లో రానున్న భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ఎవరి స్థాయి లో వారు కృషీ చేయాలన్నారు.. త్వరలోనే ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధము కావాలన్నారు.. సేవా సంస్థలకు గతములో మాదిరి గానే దేవస్థానం తరపున ప్రశంశా పత్రాలు అందచేయాలని కోరగా ఈఓ బ్రమరాంబ సానుకూల ముగా స్పందించారు..ఈ కార్యక్రమంలో ధర్మ కర్తల మండలి సభ్యులుగంట్ల శ్రీను బాబు, ఎం. రాజేశ్వరి, శ్రీదేవి వర్మ, డి. రామ లక్ష్మి, ఈఈ రాంబాబు, ఎ ఈ హరి, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాబోవు రోజుల్లో మండల అభివృద్ధికి మరింత కృషి

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి




సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : వచ్చే రెండు మూడు నెలలలో అధిక నిధులు కేటాయించి అబ్దుల్లాపూర్ మెట్ మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో గత సమావేశపు తీర్మానాలను ధ్రువీకరించి, ప్రస్తుత ఎజెండా అంశాలను ప్రస్తావించారు. వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణ నీటి సరఫరా,పారిశుద్ధ్య, మహిళా శిశు సంక్షేమ, విద్య, విద్యుత్, రోడ్డు రవాణా,రెవెన్యూ, పంచాయతీరాజ్ మరియు ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖలలో ఉన్న సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకురాగా, సాధ్యమైనంత మేరకు పరిష్కరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో పాల్గొని, ఉత్సవాలను విజయవంతం చేస్తున్న అధికారులకు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. వచ్చే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్లు, విద్యుత్ వ్యవస్థ మరియు ఇతర వ్యవస్థలతో సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు పదివేల రూపాయల నిధులు చేసినట్లు తెలియజేశారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని గ్రామాలలో విద్యుత్, రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, ఆర్డిఓ వెంకటాచారి, ఎంపీడీవో మమత బాయ్, తహసిల్దార్ అనితారెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజనోత్సవ వేడుకలు



1. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు 2. నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న కిషన్ రెడ్డి తదితరులు

మంచాల - ప్రభాత సూర్యుడు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం గిరిజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలంలోని పీసీ తాండ (పటేల్ చెరువు తాండ) గ్రామంలో గిరిజన వేడుకల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులు ఎమ్మెల్యే కిషన్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. 20లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, ముఖ్యమంత్రి కేసీఆర్చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సభలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారని, భవిశ్యత్‌లో గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండేలా పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. గ్రామంలోని పలు మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు 10లక్షల రూపాయలు మంజూరు చేశారు.

### మంథని పట్టణ ప్రజలకు

# ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసింది మీరు కాదా

- మరోసారి దుద్దిల్ల కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదు

- కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరిక




మంథని -ప్రభాత సూర్యుడు : మంథని పట్టణ ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేసింది మీరు కాదా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్పీ చైర్మన్ పుట్ట మధు ను ప్రశ్నించారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు శుక్రవారం మాట్లాడిన మాటలను ఖండిస్తూ శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల శేఖర్, మంథని సత్యం, ఆజీమ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు లు మాట్లాడుతూ ఇప్పటి వరకు కూడా మున్సిపల్ సిబ్బందికి జీతాలు చెల్లించ లేని మీరు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. జేఎన్టీయూహెచ్ కళాశాలలో బహుజనులను తొలగించి ఒక్కొక్క ఉద్యోగానికి రేటు కట్టి అమ్ముకుంది మీరు కాదా అని ప్రశ్నించారు.మంథని లో డబుల్ బెడ్రూం మొదటి జాబితా లోని పేర్లు మార్చి డబ్బులు తీసుకొని నీ అనునాయులకు ఇచ్చింది నిజం కాదా అన్నారు. అంబేద్కర్ నగర్ (బర్రె కుంట) లోని దళితులకు ఎంత మందికి దళిత బంధు ఇప్పించావ్ చర్చకు సిద్ధమా అని పేర్కొన్నారు.నీకు అడ్డువచ్చిన వారిని నడి రోడ్డు పైన హత్య చేయించింది మీరు కాదా అని అన్నారు. తన జీతంతో వచ్చిన డబ్బులతో విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇప్పిచ్చిన ఘనత శ్రీధర్ బాబుకు దక్కుతుందన్నారు. అంబలి ఘటక తిన్నా అన్నా నువ్వు నెల నెల వచ్చే జీతంతోటే వేల కోట్లు సంపాదించావా అని మేము అడుగుతా ఉన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోటి, దుద్దిల్ల శ్రీపాద రావు , శ్రీధర్ బాబు తోటి ఎదిగిన నువ్వు వారి పైన విమర్శలు చేయడం మంథని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని,ఇంకోసారి శ్రీపాద రావు పైన గాని శ్రీధర్ బాబు పైన గాని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలి శ్రీనివాస్, బండారి ప్రసాద్ ,పెంటరి రాజు, ఎరుకల రమేష్, ధోరగొర్ల శ్రీనివాస్, ఎజాజ్, మంథని సమ్మయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, ఎరుకల మోహన్ సాయి ,పెరుగు తేజ, అరెల్లి కిరణ్, ఎరుకల శేఖర్ పొగుల సాగర్, మబ్బు తిరుపతి, రాధారపు నితీష్, ముజీమ్.పులి కృష్ణ.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLA-PURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICA-TION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com